క్లుప్తంగా

పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు



సిరికొండ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం సోమవారం నిర్వహించారు. పీజీ హెచ్ఎం సీతాదేవి మాట్లాడుతూ పబ్లిక్ పరీక్షలపై ఆందోళన చెందవద్దన్నారు. విద్య యొక్క ఆవశ్యకతపై, పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులు చేసిన నాటికలు అలరించాయి. పదవ తరగతి విద్యార్థులకు తొమ్మిదవ తరగతి విద్యార్థులు జ్ఞాపికలు అందచేశారు. ఉపాధ్యాయులను విద్యార్థులు సన్మానించారు.

కవితల పోటీలో విద్యార్థుల ప్రతిభ



నిజామాబాద్ సిటీ: వసుంధర విజ్ఞాన వికాస మండలి ఆధ్వర్యంలో గత ఆదివారం హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన కర్కముత్తారెడ్డి స్మారక రాష్ట్రస్థాయి కవితల పోటీలో నిజామాబాద్ విజయ్ పాఠశాల విద్యార్థులు గెలుపొందారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొని 'అక్షరమే ఊపిరి' అనే అంశంపై కవితలు రాయగా విజయ్ పాఠశాలలో ఏడవ తరగతి విద్యార్థులు సీహెచ్ ప్రేరణ, 9వ తరగతి చదివే జే అభిలాష్ శర్మ గెలుపొందారు. వీరిని సోమవారం విజయ్ స్కూల్‌లో పాఠశాల కార్యదర్శి డాక్టర్ అమృతలత, కరస్పాండెంట్ వి ప్రభాదేవి, అకడమిక్ డైరెక్టర్ టి వసంత, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ సుజాతలు బాల కవులను అభినందించారు.

లొంక ఆలయంలో అన్నదానం



సిరికొండ : మండల కేంద్రంలోని లొంక రామలింగేశ్వరస్వామి గ్రామాలయంలో ఆలయ అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో సోమవారం అన్నదానం నిర్వహించారు. సిరికొండ పీఏసీఎస్ డైరెక్టర్ వంచ నర్సింహారెడ్డి అన్నదానం ఏర్పాటు చేశారు. ఆలయంలో అన్నదానదాత అన్నపూజతో పాటు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కృష్ణ,గంగాధర్, భూషణ్,గౌతమ్‌రెడ్డి,బీనీల్,సతీష్‌పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



జక్రాన్‌పల్లి: జక్రాన్‌పల్లి మండల కేంద్రానికి గోవిందరాజుకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ. లక్ష చెక్కును బాధితుడు గోవింద రాజుకు ఎమ్మెల్సీ వీజీగౌడ్ తన నివాసంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జక్రాన్‌పల్లి మాజీ సర్పంచ్ కాటిపల్లి నర్సారెడ్డి, ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

సోదరభావంతో మెలగాలి



తెయూ(డిచ్‌పల్లి) : సీనియర్ విద్యార్థులు, జూనియర్లకు మార్గదర్శకంగా నిలువాలని వారిలోని భయాన్ని పోగొట్టి సోదరభావంతో మెలగాలని తెలంగాణ యూనివర్సిటీ ఇంచార్జీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.విద్యావర్ధిని సూచించారు. సోమవారం తెయూ అర్థశాస్త్ర విభాగంలో నిర్వహించిన ఫ్రెషర్స్ పార్టీ వేడుకల్లో ఇంచార్జీ రిజిస్ట్రార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విద్యార్థుల ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో హెచ్‌వోడీ టి.సంపత్ కుమార్, బీవోఎస్ చైర్మన్ పున్నయ్య, అధ్యాపకులు పాత నాగరాజు, స్వప్న, శ్రీనివాస్, దత్తహరి, పీఆర్‌వో జమీల్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

కేశాపూర్ సీసీ రోడ్డు ప్రారంభోత్సవం

నిజామాబాద్ సిటీ : రూరల్ మండలం కేశాపూర్ గ్రామంలో సోమవారం సీసీరోడ్డు నిర్మాణం పనులను గ్రామ సర్పంచ్ మల్లె వనిత సుభాష్ భూమిపూజ చేసి ప్రారంభించారు. రూరల్ ఎమ్మెల్యే, ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ మంజూరు చేసిన రూ. 10లక్షలతో గ్రామంలో సీసీరోడ్డును నిర్మిస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మీసాల మధుకర్‌రావు, ఉపాధ్యక్షుడు రాజారెడ్డి, గుండారం ఎంపీటీసీ అంకాల గంగాధర్ తదితరులున్నారు.

దరఖాస్తులు పెండింగ్‌లో ఉంచొద్దు

- ప్రజావాణిలో కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు
- 69 ఫిర్యాదులు నమోదు



ప్రజావాణిలో వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు, తదితరులు

నిజామాబాద్ నాగారం : ఎంతో ఆశతో తమ సమస్యలు పరిష్కారమవుతాయని కలెక్టరేట్‌లోని ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తారని వాటిని పెండింగ్‌లో ఉంచరాదని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణికి 69 ఫిర్యాదులు వచ్చాయి. ఫిర్యాదులను కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్ చిత్రమిశ్రా, డీఆర్డీవో చందర్, ఆర్డీవో రవికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.

- **'మధ్యాహ్న' ఏజెన్సీ సమస్యలు పరిష్కరించాలి**

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నాతో నిరసన తెలిపారు. అనంతరం కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతుకు విన్నవించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చక్రపాణి మాట్లాడుతూ ఏజెన్సీ కార్మికులకు రూ. 2వేలు పెంచుతున్నట్లు ప్రకటించినా ఇవ్వట్లేదన్నారు. కార్మికులకు ఉద్యోగభద్రత, పీఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు సుజాత,నాగమణి ,సాయమ్మ జిల్లా కార్యదర్శి గంగాధర్ తదితరులున్నారు.

- **హైకోర్టు ఆదేశాలు బేఖాతరు**

సిరికొండ మండలంలో సర్వే.నం. 532, గడుకోలు సర్వేనెంబర్ 100లో భూ పంపిణీలో పేదలకు ఇచ్చిన పట్టా భూములకు ఫారెస్ట్ అధికారులు అడ్డుకుంటున్నారని భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి ప్రభాకర్ తెలిపారు. సమస్యను పరిష్కరించాలని కలెక్టర్‌ను కోరారు.

- **మంచిప్ప రీడిజైన్‌ను రద్దు చేయాలి**

మంచిప్ప రీడిజైన్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట మోపాల్ మండలంలోని మంచిప్ప, అమ్రాబాద్, బైరాపూర్ ముంపు గ్రామాల కమిటీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. అనంతరం కలెక్టర్‌కు విన్నవించారు. ప్రాజెక్ట్ పనులు కొనసాగించేందుకు అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. వెంటనే రీ డిజైన్ రద్దు చేసి పాత డిజైన్ ప్రకారమే పనులు కొనసాగించాలన్నారు.

- **ఇంటర్ హాల్ టికెట్లు ఇవ్వాలి**

ఇంటర్ విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వకుండా వేధిస్తున్న ప్రైవేట్ కళాశాలల యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి యూసుఫ్ డిమాండ్ చేశారు. టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు.

- **పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి**

డిచ్‌పల్లి మండలంలోని ధర్మారం (బి)లోని నిరుపేదలకు కెనాల్ కట్ట దగ్గర ఇళ్ల స్థలాలను మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. స్థానిక బీఆర్ఎస్ నాయకులు రెండు నెలల నుంచి ఇళ్ల పట్టాలు ఇప్పిస్తామని చెప్పి తమను మోసం చేశారన్నారు.

- **సెకెండ్ ఏఎన్ఎంలకు పోస్టింగ్‌లు..**

15 నెలలుగా సెకండ్ ఏఎన్ఎంలకు పోస్టింగ్‌లు ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని మెరిట్ అభ్యర్థులు కలెక్టరేట్‌కు తరలివచ్చారు. ఆర్డర్‌కాఫీలు ఇవ్వకుండా డీఎంహెచ్‌వో కార్యాలయాల చుట్టూ తిప్పుతున్నారన్నారు. వెంటనే ఆర్డర్‌కాఫీలు ఇప్పించాలని కలెక్టర్‌కు విన్నవించారు.

- **మండుటెండలోనే పేర్లు నమోదు**

వేసవికాలం ప్రారంభం కాగా, ప్రజావాణికి వచ్చే ఫిర్యాదారుల వివరాలను నమోదు చేసుకోవడానికి కలెక్టరేట్ గేటు ఎదుట ప్రత్యేకంగా పోలీస్‌బూత్ ఏర్పాటు చేశారు. అర్జీదారులు ఏ అధికారి కోసం వస్తున్నారు.. వారి సమస్యలను సిబ్బంది నమోదు చేసుకుంటున్నారు. అయితే మండుటెండలో నిలబెట్టి పేర్లు నమోదు చేసుకోవడంపై ఫిర్యాదుదారులు ఆవేదన చెందుతున్నారు.



కలెక్టరేట్‌లో వినతిపత్రాన్ని చూపుతున్న మంచిప్ప ముంపు బాధితులు



ఇళ్ల స్థలాల కోసం నిరసన తెలుపుతున్న ధర్మారం (బి) గ్రామస్తులు



మండుటెండలో కలెక్టరేట్ ఎదుట నిలబడిన ఫిర్యాదుదారులు

దివ్యాంగులకు ఫిజియోథెరపీ



ధర్పల్లి : పిల్లలకు ప్రతిరోజూ ఇంటివద్ద వ్యాయామాలు చేయిస్తే ఫలితం ఉంటుందని ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. సోమవారం ధర్పల్లి మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో తెలంగాణ సమగ్ర శిక్షణ ఆధ్వర్యంలో దివ్యాంగ చిన్నారులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వ్యాయామంలో పద్ధతులను పలు సూచనలను తెలియజేశారు. ఉపాధ్యాయులు మురళి ఉన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవం



నిజామాబాద్‌నాగారం : అంతర్జాతీయ మహిళ దినోత్సవం, ఎమ్మెల్సీ కవిత బర్త్‌డే వేడుకలు టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు అలుక కిషన్ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించారు. కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు, టీఎస్ డబ్ల్యూసీడీసీ చైర్‌పర్సన్ ఆకుల లలిత, మేయర్ దండు నీతూకిరణ్, మహిళ కమీషన్ సభ్యులు సూదం లక్ష్మీ హాజరయ్యారు. విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించిన 100కు పైగా మహిళా ఉద్యోగిణులను ఘనంగా సన్మానించి, టీఎన్జీవో అవార్డులను ప్రధానం చేశారు. టీఎన్జీవో జిల్లా కార్యదర్శి సంఘం అమత్ కుమార్, సహాధ్యక్షులు చిట్టి నారాయణ రెడ్డి, మహిళ జిల్లా కార్యవర్గ సభ్యురాలు కె.పి సునీత, వసుమతి దేవి తదితరులున్నారు.

ఘనంగా ఎమ్మెల్సీ కవిత బర్త్‌డే..



కోర్టు భవనంలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు మధుసూదన్‌రావు



బీఆర్ఎస్ క్యాంప్ ఆఫీస్‌లో కవిత బర్త్‌డే సంబురాలు

ఎమ్మెల్సీ కవిత జన్మదినోత్సవాన్ని నియోజకవర్గాల్లో ఘనంగా నిర్వహించారు. కేక్‌లు కట్ చేసి సంబురాలు చేశారు. – సాక్షి నెట్‌వర్క్



తెయూలో కేక్ కట్ చేస్తున్న వీసీ రవీందర్



మానవతసదన్‌లో రక్తదాన కార్యక్రమంలో పాల్గొన్న ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్



ఇందల్వాయిలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్సీ వీజీ గౌడ్



సిరికొండలో బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో..



జాగృతి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కవిత పాటల సీడీని ఆవిష్కరిస్తున్న నాయకులు

విద్యతోపాటు క్రీడలూ ముఖ్యమే

నిజామాబాద్ అర్బన్ : విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా ముఖ్యమేనని జెడ్పీ చైర్మన్ విఠల్‌రావ్ అన్నారు. సోమవారం నగరంలో సేయింట్ జేవియర్స్ పాఠశాల కాన్వికేషన్ డే జరగగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం స్కూల్ చైర్మన్ నరసింహారావు మాట్లాడుతూ ఈ ఏడాది ప్రైమరీకి వెళ్తున్న విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే సర్టిఫికెట్లు ఇస్తున్నామన్నారు. విద్యార్థుల నృత్యాలు అలరించాయి. జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు శ్రీనివాస్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు జయసింహాగౌడ్, ప్రధాన కార్యదర్శి జనార్ధన్ రెడ్డి, ట్రస్మా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వేల్పూర్ గంగారెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్ సుందర్, స్కూల్ డైరెక్టర్ పుష్ప, ప్రిన్సిపల్ లతా గౌడ్ తదితరులున్నారు.



మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ విఠల్‌రావ్

మంచిప్ప జిల్లా పరిషత్ స్కూల్‌లో..

మోపాల్ : మండలంలోని మంచిప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక, గ్రూప్ డాన్సులు అందరిని ఆలరించాయి. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కార్యవర్గ ప్రమాణ స్వీకారం

నిజామాబాద్ సిటీ : నగరంలోని పాంగ్రా బ్యాంక్ కాలనీలో మహాలక్ష్మి మహిళా మండలి నూతన కార్యవర్గాన్ని సోమవారం రాత్రి ఎన్నుకున్నారు. మహిళా అభివృద్ధి సంస్థ చైర్‌పర్సన్ ఆకుల లలిత, నగర మేయర్ నీతూ కిరణ్, రాష్ట్ర మహిళ కమిషన్ సభ్యురాలు సూదం లక్ష్మీలు మహిళా మండలి అధ్యక్షురాలు ముత్యాల శిల్ప, కార్యవర్గ సభ్యులతో ప్రమాణా స్వీకారం చేయించారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలని ధర్పల్లి జెడ్పీటీసీ సభ్యుడు బాజిరెడ్డి జగన్‌మోహన్ అన్నారు. కార్యక్రమంలో బ్యాంక్ కాలనీ సంఘం అధ్యక్షుడు వెనిగళ్ల సురేష్, కార్యదర్శి దేవిసింగ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రమాణ స్వీకారం చేస్తున్న మహిళలు

సమాచారం..

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నిజామాబాద్ నాగారం : నగరంలోని టౌన్–2 పరిధిలో విద్యుత్ మరమ్మతుల దృష్ట్యా కరెంట్ కోత విధిస్తున్నట్లు నగర టౌన్–2 ఏడీఈ తోట రాజశేఖర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉదయం 7.30గంటల నుంచి 10.00గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. డీ–2 పరిధిలోని పాత కలెక్టరేట్, కోర్టు, పోలీస్ పరేడ్ మైదానం, డీ–3 పరిధిలో శ్రద్ధానంద్‌గంజ్, మహేశ్వరి భవన్, గౌడ్స్‌కాలనీ, న్యూకలెక్టరేట్, ఐటీహబ్ వరకు,డీ–9 పరిధిలో విద్యుత్‌నగర్, రిలయన్స్‌బైపాస్, ఓల్డ్ హౌసింగ్‌కాలనీ, అశోక టౌన్‌షిప్, డీ–4 పరిధిలో పూలాంగ్, నిఖిల్ సాయి హోటల్, అభ్యాస స్కూల్, పాటిగల్లీ, రైతుబజార్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. 9 గంటల నుంచి 5 గంటల వరకు న్యాల్‌కల్ రోడ్, నలంద స్కూల్, చంద్రనగర్, పీఎఫ్ ఆఫీస్ వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

నేడు ఉచిత కంటి శిబిరం

నిజామాబాద్ నాగారం : నగరంలోని పెన్షనర్స్ భవనంలో మంగళవారం హైదరాబాద్ గ్లోబల్ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు జిల్లా రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు జగత్‌రెడ్డి, దయాకర్‌రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈహెచ్ఎస్, ఆరోగ్యశ్రీ స్కీం కింద ఉచిత శస్త్ర చికిత్స చేయనున్నట్లు తెలిపారు. 94403 54683, 9396437571 ను సంప్రదించలన్నారు.

ముగిసిన విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు



డిచ్‌పల్లి : మండలంలోని మిట్టాపల్లిలో నూతనంగా నిర్మించిన శ్రీకృష్ణ మందిరంలో మూడు రోజులుగా కొనసాగుతున్న విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా ముగిశాయి. యాజ్ఞాచార్యులు మర్రిపల్లి శ్రీధరాచార్యుల పర్యవేక్షణలో సోమవారం శ్రీకృష్ణుడి విగ్రహం, ధ్వజస్తంభం ప్రతిష్ఠాపన నిర్వహించారు. ఎమ్మెల్సీ వీ.గంగాధర్, డీసీఎంఎస్ చైర్మన్ సాంబరి మోహన్, ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్‌లు పాల్గొన్నారు. సర్పంచ్ తేలు గణేష్, ఎంపీటీసీ బాల గంగాధర్, ఉప సర్పంచ్ సరస్వతి కిషన్, ఒడ్డెం నర్సయ్య, ఆలయ కమిటీ చైర్మన్ గోపు వెంకన్న, రవి, గ్రామపెద్దలు, గల్ఫ్ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ఎస్ డిచ్‌పల్లి మండల అధ్యక్షుడు చింత శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జన చైతన్య యాత్రను సక్సెస్ చేయండి



మాట్లాడుతున్న పాలడుగు భాస్కర్

ఖలీల్‌వాడి : మతోన్మాద విధానానికి వ్యతిరేకంగా జరిగే జనచైతన్యయాత్రను జయప్రదం చేయాలని పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్, టి సాగర్ పేర్కొన్నారు. మంగళవారం సీపీఎం పార్టీ జిల్లా విస్తృత సమావేశం జిల్లా కేంద్రంలోని పార్టీ ఆఫీస్‌లో జరగగా, ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ మొదటి జాత ఈనెల 17న వరంగల్ జిల్లాలో ప్రారంభమై 29న రాష్ట్ర రాజధానికి చేరుకుంటుందని, 23న రెండవ జాత ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ప్రారంభమై 29న హైదరాబాద్‌కు చేరుకుంటుందని, 24న మూడవ జాత నిజామాబాద్ నగరంలో ప్రారంభమై ఉమ్మడి నిజామాబాద్, మెదక్ మహబూబ్‌నగర్ జిల్లాల మీదుగా హైదరాబాద్ చేరుకుంటుందన్నారు.నగరంలో 24న ఉదయం 10కి జన చైతన్య యాత్ర ప్రారంభమవుతుందన్నారు. పార్టీ జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు, పెద్ద వెంకట్ రాములు, నూర్జహాన్, సబ్బని లత తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు టాలెంట్ టెస్ట్

డిచ్‌పల్లి : ఎస్ఎఫ్ఐ నిజామాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో సోమవారం బోర్గాం స్కూల్‌లోని 10వ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్టు నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ నగర ఉపాధ్యక్షుడు వేణు ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. గణేశ్, అసిఫ్, భీమ శంకర్, రాజు పాల్గొన్నారు.

పీజీ పరీక్షలు వాయిదా వేయాలి

తెయూ(డిచ్‌పల్లి) : వర్సిటీ పరిధిలో ఈనెల 16 నుంచి జరగాల్సిన పీజీ పరీక్షలను వాయిదా వేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం వర్సిటీ ఇంచార్జీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ విద్యావర్ధినికి వారు వినతిపత్రం అందజేశారు.

బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

మోపాల్: మండలంలోని నర్సింగ్‌పల్లిలోని ఇందూరు తిరుమలలో నవవర్ష బ్రహ్మోత్సవాలకు దేవనాథ జియర్‌స్వామి సోమవారం అంకురార్పణ చేశారు. దేవనాథ జియర్‌స్వామి, ఆలయ ధర్మకర్తలు నర్సింహారెడ్డి, విజయసింహారెడ్డి, యజ్ఞాచార్యులు లక్ష్మణా ఆచార్యా, సంపత్ కుమారాచార్య, రోహిత్ కుమారాచార్య, రవిందర్ యాదవ్, నరాల సుధాకర్, నర్సారెడ్డి, రమేష్, మురళి, నరేందర్, సురేష్ తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	57,650	వెండి (కిలో)	67,300
22 క్యారెట్స్	53,141	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	10	20	క్యాప్సికం	30	50
బెండకాయ	50	70	గాజరుగడ్డ	15	30
బీరకాయ	50	70	పచ్చిమిర్చి	30	50
దొండకాయ	30	50	దోసకాయ	15	30
బీర్నీసుకాయ	50	70	ఆలుగడ్డ	15	30
కాకరకాయ	30	50	గోబిగడ్డ	10	20
వంకాయ	10	20	గోబిపువ్వు	25	50
పాలకూర	15	30	బీట్‌రూట్	25	50
మెంతికూర	20	40	గోరు చిక్కుడు	40	60
కొత్తిమీర	10	20	చిక్కుడుకాయ	40	60
పుదీనా	20	40			

– ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏపియన్)
స్క్రీన్–1– బలగం– 1.40, 7.30
ఆర్.ఆర్.ఆర్. (తెలుగు)–10.10 సార్– 4.30,10.20
స్క్రీన్–2– తు జూఠి మై మక్కార్(హిందీ)10.25
65–ఇంగ్లీష్–2డీ–1.45 4.40,10.40
ఆర్ఆర్ఆర్–(తెలుగు)– 7.00
స్క్రీన్–3– తు జూఠి మై మక్కార్(హిందీ)
1.30, 4.35, 7.40, 10.45
పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)
స్క్రీన్–1– తు జూఠి మై మక్కార్(హిందీ)
11.40,3.10 ,6.40,10.10
స్క్రీన్–2 – తు జూఠి మై మక్కార్(హిందీ)
9.50,1.20,10.40
బలగం–4.50 సార్ –1.50, 7.40
స్క్రీన్–3– 65 (తెలుగు) – 11.15
దోచేవారెవరు రా –1.30 టాక్సీ–4.05
ఆర్ఆర్ఆర్ (తెలుగు) – 6.50
స్క్రీన్–4– సీఎస్ఐ సమతా–(తె),1.50
స్క్రీమ్–6(ఇంగ్లీష్) – 4.40, 9.40
65(ఇంగ్లీష్)–7.25
దేవి – సార్
నటరాజ్ – 65
లలితామహల్ – ఆర్.ఆర్.ఆర్
విజయ్ – బలగం

సంక్షిప్తం

పాఠశాలకు బోరు పంపు వితరణ

నిజామాబాద్‌నాగారం : నగరంలోని చంద్రశేఖర్‌కాలనీలో గల ప్రభుత్వ ప్రైమరీ స్కూల్‌కు లయన్స్‌క్లబ్ ఆఫ్ నిజామాబాద్ డైమాండ్ ఆధ్వర్యంలో సోమవారం బోరు పంపును ఉచితంగా అందజేశారు. క్లబ్ అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి చిలుముల భూషన్‌చారి, జిల్లా గవర్నర్ నరేందర్‌షా, అర్దిప్‌సింగ్, నర్సింహరాజు, నగేష్, ప్రకాష్‌పాటేల్, రవికుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమాలను నిర్మించాలి

సిరికొండ : మహిళలను, యువతను, వ్యవసాయ కూలీలను దేశం కోసం సమీకరించి ప్రజా ఉద్యమాలను నిర్మించాలని సీపీఐఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి ప్రభాకర్ తెలిపారు. మండలంలోని గడ్కోల్ గ్రామంలో పార్టీ మండల జనరల్ బాడీ సమావేశం సోమవారం నిర్వహించారు. పార్టీ జెండాను ఎగురవేశారు. నాయకులు రామకృష్ణ, దేవరాం, బాబన్న, దామోదర్, రమేశ్ తదితరులున్నారు.

ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి

ఖలీల్‌వాడి : కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై చర్చించి ఉద్యమాలను రూపొందించి ఉద్యమించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ పేర్కొన్నారు. సోమవారం సీపీఐ జిల్లా కార్యాలయంలో మాట్లాడారు. సమావేశంలో సీపీఎం జిల్లా నాయకులు వై. రాజిరెడ్డి,రంజిత్ కుమార్, రఘురాం, ఆనంద్ పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడపరాదు

ఖలీల్‌వాడి : నగరంలోని ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వారికి ట్రాఫిక్ సీఐ చందర్ రాథోడ్ సోమవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిగే పరిణామాలు గురించి వివరించారు. నగరంలో వివిధ ప్రాంతాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఇందులో 36 మందికి సీఐ కౌన్సెలింగ్ నిర్వహించగా వీరి నుంచి రూ.26 వేల జరిమానాలు విధించినట్లు చెప్పారు.

కవి రాంబత్రి గంగాధర్‌కు సంతాపం

నిజామాబాద్ సిటీ : సాహితీ సాంస్కృతిక రంగానికి రాంబత్రి గంగాధర్ అందించిన సేవలు అమూల్యమైనవని రాగమాలిక సాంస్కృతిక సంస్థ అధ్యక్షుడు డా.నీలిరామచందర్ అన్నారు. సోమవారం ఖలీల్‌వాడిలోని రాగమాలిక సాంస్కృతిక సంస్థ కార్యాలయంలో రాంబత్రి గంగాధర్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. తెలుగు వెలుగు సమాఖ్య కార్యదర్శి చంద్రశేఖర్, మల్లేష్, గణపతి, ఆశోక్‌శర్మ, శేఖర్‌వేముల, మచ్చ రవీందర్, చెన్న శంకర్, టి.గంగాధర్, గట్ల ప్రకాష్, గంగాధర్, ప్రసాద్, వీపీ చందన్‌రావు తదితరులున్నారు.